సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్ల పాత్ర కీలకం

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరి, అక్టోబర్ 30 : సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో సమగ్ర కుటుంబ సర్వేపై ఎన్యూమరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భవిష్యత్‌లో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పాలసీల రూపకల్పనకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎన్యూమరేటర్లు ప్రత్యేక శ్రద్ధతో సర్వేను పూర్తి చేయాలని సూచించారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

● డిండి/ నల్లగొండ సిటీ/గుర్రంపోడు : డిండి, కనగల్, గుర్రంపోడు మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో నిర్వహించిన కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీఓలు రమణారెడ్డి, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, తాసీల్దార్లు పద్మ, ఆంజనేయులు, ఎంపీడీఓలు వెంకన్న, జయరాంతాసీల్దార్, ఎంఈఓ గోప్యానాయక్, ఏపీఓ జయరాం పాల్గొన్నారు.

డిండి : కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

చిట్యాల : సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి : సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

వేములపల్లి/మాడ్గులపల్లి : సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ అన్నారు. బుధవారం వేములపల్లి రైతువేదికలో, మాడ్గులపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో ఎన్యూమరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను నమోదు చేయాలని, ఫారాల్లో ఉన్న 75 రకాల కాలమ్స్‌ను నింపాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ శారదాదేవి, తాసీల్దార్ సాదత్, ఎంఈఓ బాలాజీనాయక్, డీటీ కోటేశ్వరి, ఆర్‌ఐ స్పందన, మాడ్గులపల్లిలో తాసీల్దార్ పద్మ, ఎంపీఓ సంగీత, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వేములపల్లి : అధికారులకు సూచనలిస్తున్న సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ శ్రీనివాస్

కట్టంగూర్/ చిట్యాల : ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం కట్టంగూర్, చిట్యాల రైతువేదికలో నిర్వహించిన ఎన్యూమరేటర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కోటేశ్వర్‌రావు, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ చింతపల్లి చలపతి, ఏఈలు జమీల్, నవీన్, సిబ్బంది, చిట్యాలలో మండల ప్రత్యేకాధికారి శ్రవణ్‌కుమార్, తాసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ జయలక్ష్మి, ఏఓ గిరిబాబులు పాల్గొన్నారు.

● తిప్పర్తి : మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్యూమరేటర్లకు శిక్షణ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి, తాసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ జానయ్య పాల్గొన్నారు.

● నకిరేకల్ : మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంపై ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్, తాసీల్దార్ జమీరొద్దీన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, సీడీపీఓ ఆశ్రా అంజుమ్, ఐబీ ఏఈ పాండునాయక్, మిషన్ భగీరథ ఏఈ మాధవి, ఏపీఓ రమణయ్య, ఏపీఎం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

● చండూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ పలు అంశాలపై అవగాహన కల్పించారు. తాసీల్దార్ దశరథ, ఎంపీడీఓ రాంరెడ్డి, ఏఓ రేవతి, ఏపీఎం పుల్లయ్య, డిటీ నిర్మలాదేవి, ట్రైనర్ వెంకటేశం పాల్గొన్నారు.

● నిడమనూరు : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్యూమరేటర్లకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీఓ జి.వెంకటేశం, ఏఓ ముని కృష్ణయ్య, ఎంఈఓ లావూరి వెంకన్న, ఏఈలు సాయిప్రసాద్, వరికుప్పల వెంకన్న, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● హాలియా : మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో ఎన్యూమరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఈఓ భిక్షపతి పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంపీడీఓ సుజాత, ఇన్‌చార్జి తాసీల్దార్ రఘు, ఏఎస్‌ఓ రవినాయక్ పాల్గొన్నారు.

● త్రిపురారం : మండలంలోని కంపసాగర్ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, మండల ప్రత్యేకాధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ విజయకుమారి , తాసీల్దార్ గాజుల ప్రమీల, ఏఓ పార్వతీచౌహాన్, ఏపీఓ శ్యామల, ఎంపీఓ సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు పెంచితే ఉద్యమం తప్పదు

● మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ● మాజీ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

చందంపేట(దేవరకొండ), అక్టోబర్ 30 :గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచాలని చూస్తే ప్రజల తరఫున పోరాటం నిర్వహిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హెచ్చరించారు. బీఆర్ఎస్ ఉద్యమం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల ప్రతిపాదనను వెనక్కు తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం దేవరకొండలో పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 10 నెలల వ్యవధిలోనే రూ.18,500 కోట్ల భారం ప్రజలపై మోపేలా విద్యుత్ చార్జీలు పెంపు ప్రతిపాదనను తీసుకువచ్చిందన్నారు. ఈ విషయంలో పబ్లిక్ హియరింగ్‌లో బీఆర్ఎస్ పాల్గొని చార్జీల పెంపు ప్రతిపాదన వద్దని ఈఆర్‌సీని ఒప్పించగలిగినట్లు తెలిపారు. కాంగ్రెస్ వైఖరి పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రజలపై అడ్డగోలుగా చార్జీల భారం వేయాలని చూస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కార్యక్రమంలో పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు టీవీఎన్.రెడ్డి, వల్లపురెడ్డి, దస్రూనాయక్, తిరుపతయ్య, వెంకటేశ్వర్‌రావు, సర్పంచుల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జర్పుల లోక్యానాయక్, శంకర్‌నాయక్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, వేముల రాజు, నీలా రవి, జానిబాబా, పొలగోని సత్యనారాయణగౌడ్, ఇలియాస్ పటేల్, బాలవర్ధిరాజు, రాజు పాల్గొన్నారు.


సుధాకర్‌కు గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

బీఆర్ఎస్‌లో చేరిక

చందంపేట : ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మండలంలోని గాగిళ్లాపురం మాజీ వార్డు సభ్యుడు బిజిలీ సుధాకర్ బుధవారం తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ గంగిడి కొండల్‌రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రామకృష్ణ, భూపాల్‌రెడ్డి, రాములు, శ్రీశైలం, గొడుగు రాములు పాల్గొన్నారు.

శాలిగౌరారం మండల ప్రత్యేకాధికారిగా మాన్యానాయక్

శాలిగౌరారం, అక్టోబర్ 30 : మండల ప్రత్యేకాధికారిగా మాన్యానాయక్ బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పని చేసిన చరిత నార్కట్‌పల్లి మండల ప్రత్యేకాధికారిగా నియమితులవగా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పని చేస్తున్న మాన్యానాయక్‌ను ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం నియమించింది.

గుర్రంపోడ్ ఎస్‌ఐగా మధు

గుర్రంపోడ్, అక్టోబర్ 30: గుర్రంపోడ్ ఎస్‌ఐగా పసుపులేటి మధు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎస్‌ఐగా పనిచేసిన వేమిరెడ్డి నారాయణరెడ్డి సస్పెండ్ కావడంతో నల్లగొండ వీఆర్‌లో ఉన్న మధుకు గుర్రంపోడ్‌కు ఎస్‌ఐగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల నిలిపివేత

నందికొండ, అక్టోబర్ 30 : నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో బుధవారం ఎన్నెస్పీ అధికారులు డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను నిలిపివేశారు. సాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 589.90 అడుగులు (311.7462 టీఎంసీలు) ఉంది. ప్రాజెక్టు నుంచి ఎడమ కాల్వ ద్వారా 7,190 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 10,120, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,354, వరద కాల్వ ద్వారా 400, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం 49,464 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతుండగా అంతే స్థాయిలో ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది.

కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

● డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు, అక్టోబర్ 30 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మునుగోడు, గూడపూరు, పులిపలుపుల, సింగారం, ఊకొండి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మునుగోడు క్లస్టర్ ఏఈఓ మౌనిక, మార్కెట్ సెక్రటరీ కత్తుల రవి, సంఘం డైరెక్టర్లు దుబ్బ గోపాల్, జిట్టగోని యాదయ్య, నన్నూరి శేఖర్‌రెడ్డి, మేకల మల్లయ్య, సింగం వెంకన్న, మార్త మోహన్‌రెడ్డి, యాదయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ వెంకన్న పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కాటమయ్య రక్షణ కవచాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), అక్టోబర్ 30 : ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకొని రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నేరేడుగొమ్ము మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునామాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, వేణుధర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ అరుణాసురేశ్‌గౌడ్, మాజీ ఎంపీపీలు జానియాదవ్, బిక్కునాయక్, పాపానాయక్, శిరందాసు కృష్ణయ్య, నాయకులు సిరాజ్‌ఖాన్, లోకసాని కృష్ణ, వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కవచాలను అందిస్తున్న ఎమ్మెల్యే

ఎంజీయూలో రాష్ట్రీయ ఏక్తా దివస్

రామగిరి, అక్టోబర్ 30: సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి (అక్టోబర్ 31) పురస్కరించుకుని బుధవారం నల్లగొండలోని ఎంజీయూలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ నిర్వహించారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి, వలంటీర్లు, పీఓలు పాల్గొన్నారు.

ఎంబీఏ సెమిస్టర్ ఫలితాలు విడుదల

రామగిరి, అక్టోబర్ 30: ఎంజీయూ ఎంబీఏ జనరల్, ఎంబీఏ టీటీఎం 1, 2, 3 సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ ఫలితాలను విడుదల చేసినట్లు సీఓఈ జి.ఉపేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ జనరల్ 4వ సెమిస్టర్‌లో 200మంది విద్యార్థులకు 191మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు

రామగిరి, అక్టోబర్ 30: చెల్లని చెక్కు ఇచ్చినందుకు నిందితుడికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ నల్లగొండ స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి కె.సౌందర్య బుధవారం తీర్పు వెల్లడించారు. నల్లగొండ పట్టణానికి చెందిన న్యాయవాది పజ్జూరి స్వామి గౌడ్ వద్ద జనవరి 15, 2015న చందనపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి తంగెళ్ల మల్లికార్జున్‌రెడ్డి రూ,3లక్షలు తీసుకున్నాడు. అందుకు గానూ నవంబర్ 30న రూ. 2.5 లక్షల హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ చెక్కు ఇచ్చాడు. అది బ్యాంక్‌లో వేయగా అకౌంట్ క్లోజ్ అని రావడంతో పజ్జూరి స్వామిగౌడ్ కోర్టులో కేసు వేశారు. విచారించిన న్యాయవాది చెల్లని చెక్కు ఇచ్చిన మల్లికార్జున్‌రెడ్డికి 6నెలల జైలు శిక్షతో పాటు బాధితుడికి రూ. 2.5 లక్షలు చెల్లించాలని తీర్పు ఇచ్చారు.

చర్లపల్లి సమీపంలో పటాకుల దుకాణాల వద్ద రోడ్డుపైనే నిలిపిన వాహనాలు

రోడ్డుపైనే కార్లు.. ట్రాఫిక్‌కు ఇబ్బందులు

నల్లగొండ రూరల్, అక్టోబర్ 30 : నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లి గ్రామ శివారులో నార్కట్‌పల్లి-అద్దంకి హైవే పక్కన ఏర్పాటు చేసిన పటాకుల దుకాణాల వద్ద కార్లు, ఇతర వాహనాలను రోడ్డుపైనే పార్క్ చేస్తున్నారు. దాంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దుకాణా దారులు పార్కింగ్‌కు స్థలం కేటాయించక పోవడంతో పటాకులు కొనుగోలు చేసేందుకు వచ్చే వారు తమ వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారు. అదే ప్రాంతంలో రోడ్డు యూటర్న్ ఉంది. రోడ్డుపైనే వాహనాలు ఉండడంతో వాహనాలు యూటర్న్ తీసుకుంటున్న సమయంలో హైవేపై వచ్చే వాహనాలు సైతం నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. కొనుగోలు దారుల వాహనాలతో పాటు గూడ్స్ వాహనాలు సైతం రోడ్డుపై అడ్డ దిడ్డంగా పార్క్ చేయడంతో ఎడమవైపు వెళ్లే వాహనదారులు సైతం కుడివైపునకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. కనీసం బైక్‌లు, పాదచారులకు కూడా దారి లేక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ పరిస్థితి కారణంగా గతంలోనూ ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. అయినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని హైవేపై వాహనాలు నిలుపకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

నిత్యజీవితంలో గణితం ఆవశ్యకత ఎంతో ఉంది

● ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి

రామగిరి, అక్టోబర్ 30: మానవాళి నిత్యజీవితంలో గణితం ఉపయోగపడుతుందని ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి సూచించారు. ఎంజీయూలో బుధవారం సైన్స్‌కళాశాల గణిత విభాగం, టీజీకాస్ట్ సహకారంతో 'రీసెంట్ అడ్వాన్సస్ ఇన్ మాథ్యమెటికల్ సైన్సెస్' అంశంపై నిర్వహించిన జాతీయ సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కర్నాటక దేవనగిరి యూనివర్సిటీ ప్రొఫెసర్ బీసీ ప్రసన్నకుమార్‌తోపాటు పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో గణిత విభాగం హెచ్‌వోడీ పి.మద్దిలేటి, ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి, సీఓఈ జి.ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్ అధ్యాపకులు పాల్గొన్నారు. వాస్తవానికి జాతీయ గణిత దినోత్సవం డిసెంబర్ 22న నిర్వహించాల్సి ఉంది. కానీ టీజీకాస్ట్ నిధులు వృథా అవుతాయని అక్టోబర్‌లో గణిత దినోత్సవం పేరుతో జాతీయ సెమినార్ అంటూ నిర్వహించడంపై విద్యా నిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో పెట్టిన బ్యానర్‌పై జాతీయ గణిత దినోత్సవ వేడుకలు -2023 అని ఉండటం ఆశ్చర్యానికి గురి చేసింది.

సమావేశంలో మాట్లాడుతున్న అల్వాల రవి

అంధకారంలో నల్లగొండ జిల్లా కేంద్రం

వర్షంతో మూడు గంటలకు పైగా నిలిచిన విద్యుత్ సరఫరా

నల్లగొండ సిటీ, అక్టోబర్ 30 : నల్లగొండ జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం వర్షం కురియడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దాంతో జిల్లా కేంద్రం మొత్తం అంధకారంలో ఉండి పోయింది. ఫలితంగా దీపావళి పండుగ పూట ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పట్టణం మొత్తం విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో పట్టణ ప్రజలు చీకట్లోనే పండుగ పనులు చేసుకోవాల్సి వచ్చింది. అయితే చిన్నపాటి వర్షం వచ్చినా సరే సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. అయితే గత బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ కరెంటు పోలేదని, ప్రస్తుతం ఏ చిన్న గాలి వచ్చినా గంటల తరబడి కరెంటు నిలిపివేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.


చీకట్లోనే ప్రయాణిస్తున్న వాహన దారులు

నిరుపేద విద్యార్థులకు హంస ఫౌండేషన్ ఆర్థిక సాయం

నీలగిరి, అక్టోబర్30 : ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఇద్దరు పేద విద్యార్థులకు హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి బుధవారం ఆర్థిక సాయం అందించారు. నల్లగొండ పట్టణానికి చెందిన కుడుదల స్పందన, నార్కట్‌పల్లి మండలం పెరుమాండ్ల బావికి చెందిన షెక్ అల్తాఫ్‌కు చెరో రూ.20 వేల చొప్పున స్థానిక నవ్య ఆస్పత్రిలో అందించారు. ఆమె వెంట ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే చాంద్, కొండేటి మురళి, శివకుమార్, మమత ఉన్నారు.

ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్న చెరుకు లక్ష్మి

మాలలను అణిచివేయాలని చూస్తే ప్రభుత్వంపై తిరుగుబాటు

● ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య

నీలగిరి, అక్టోబర్ 30 : ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, దీని ద్వారా మాలలను అణిచివేయాలని చూస్తే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య హెచ్చరించారు. బుధవారం బీటీఎస్‌లోని అంబేద్కర్ భవన్‌లో లకుమాల మధుబాబు అధ్యక్షతన నియోజకవర్గాల కన్వీనర్లు, కో కన్వీనర్లు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనువాద బీజేపీ మందకృష్ణ మాటలు విని వర్గీకరణ చేపట్టి నేడు మాలలనే మనువాదులు అంటున్నారని పేర్కొన్నారు. దళితులపై ప్రేమ ఉంటే రిజర్వేన్ శాతాన్ని మరింత పెంచాలన్నారు. సమావేశంలో నాయకులు తాళ్లపల్లి రవి, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు, ఎరమల రాములు, అవుట రవీందర్, గాజుల పున్నమ్మ, ఈసం యాదగిరి, మారయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

తిప్పర్తి, అక్టోబర్30 : మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన మేడిశెట్టి జనార్దన్(46) బుధవారం ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. జనార్దన్ తన వ్యవసాయ బావి వద్ద ట్రాక్టర్ ఆగి పోవడంతో దానిని రిపేర్ చేస్తున్నారు. అకస్మాత్తుగా ట్రాక్టర్ స్టార్ట్ అయి అతడి పైనుంచి దూసుకెళ్లింది. దాంతో జనార్దన్‌కు తీవ్రంగా గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య మేడిశెట్టి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ సాయిప్రశాంత్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ RC కార్డ్ పోయినది

నూనవత్ రాము, S/o. బిక్యా నాకు సంబందించిన ఆటో ఒరిజినల్ RC కార్డు నూనవత్ తండ నుండి దామరచర్లకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్రదించగలరు.
సంప్ర॥ 9666120225

పేరు మార్పు

నేను యెనగంధుల రాజు (పాతపేరు) H.No. 9-19, పోచమ్మ వాడ, ఆలేరు, యాదాద్రి భువనగిరి, తెలంగాణ, 508101, లో నివసిస్తున్నాను. ఇక్కడ నేను నా పేరు మరియు పుట్టిన తేదీని యలగంధుల రాజు (కొత్తపేరు) గా మార్చుకున్నానని మరియు ఆధార్ కార్డు ప్రకారం DOB 04/11/1975 అని ప్రకటిస్తున్నాను.

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 నల్లగొండ : 9182777635 దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

ఆటోలపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న కూలీలు

ప్రమాదకరంగా ఆటో ప్రయాణం

త్రిపురారం, అక్టోబర్ 30 : మండలంలోని పలు గ్రామాల నుంచి కూలీలు ఇతర ప్రాంతాలకు పత్తి ఏరేందుకు వెళ్తుంటారు. దీనిని ఆసరాగా చేసుకొని ఆటోల వారు ఒక్కో ఆటోలో 30 నుంచి 35 మందిని ఎక్కించుకొని ప్రమాదరకంగా ప్రయాణం సాగిస్తున్నారు. మండలంలోని త్రిపురారం, నీలాయగూడెం, అంజనపల్లి, మాటూరు, బెజ్జికల్, మర్రిగూడెం, చెన్నాయిపాలెం, బొర్రాయిపాలెం గ్రామాల కూలీలు నిత్యం అడవిదేవులపల్లి, వీర్లపాలెం, బాలెంపల్లి గ్రామాలకు పత్తి తీయడానికి వెళ్తున్నారు. ఆయా గ్రామాలకు వెళ్తున్న ఆటోల వారు కూలీలను పరిమితికి మించి ఎక్కించుకొని వెళ్తున్నారు. కూలీలు ఆటోల్లో వేలాడుతూ, టాప్‌పై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఒక వేళ ప్రమాదం జరిగితే కూలీల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. పోలీసులు తగిన చర్యలు తీసుకొని ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

రామలింగేశ్వరుడి మాస కల్యాణం

నకిరేకల్, అక్టోబర్ 30 : పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ సహిత రామలింగేశ్వర స్వామి 116వ మాస కల్యాణాన్ని ఆలయ ప్రధార్చకుడు జిగురు లక్ష్మీనర్సింహమూర్తి ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల రమేశ్, ధర్మకర్తలు కొండ వెంకన్న, బొప్పని యాదగిరి, చెన్న చంద్రశేఖర్, కందాల ప్రవీణ, మాజీ చైర్మన్ వీరవెల్లి రఘునాథ్, కొండ జానయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి సంతాపం

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్31: మండలంలోని జటావత్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జటావత్ జగరామ్‌నాయక్ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి గ్రామానికి వెళ్లి జగరామ్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మాజీ సర్పంచ్ బంగా దస్రూనాయక్, మాజీ ఉపసర్పంచ్ లావూడి రమేశ్ ఉన్నారు.

బీసీ గర్జనను విజయవంతం చేయాలి

త్రిపురారం, అక్టోబర్ 30: నవంబర్ 3న మిర్యాలగూడలో జరిగే బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ సంఘాల నాయకులు పులిజాల విష్ణుకుమార్, ధూళిపాల రామచంద్రయ్య, జంగిల్ శ్రీనివాస్‌యాదవ్ కోరారు. సభకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా బీసీలకు న్యాయం జరుగడం లేదన్నారు. బీసీల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అక్కి కరుణాకర్, దొంత రవికుమార్, క్యామ గిరిప్రసాద్, ధూళిపాళ యాదయ్య, మధు, రాము, చింతకాయల యాదయ్య, అంజి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగుల్తది

బీఆర్‌కేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్వేరు ప్రభాకర్

నకిరేకల్, అక్టోబర్ 30 : రైతాంగానికి రెండు పంటలకు రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి నేడు ఇవ్వకుడా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని బీఆర్‌కేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్వేరు ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని తెలిపారు. వానకాలం ధాన్యం మార్కెట్‌లోకి వచ్చిన తరువాత సబ్ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బందులు పెడుతుందని పేర్కొన్నారు. హామీలు అమలు చేయమని అడిగితే లాటీలు, కేసులు, జైళ్లతో సమాధానం చెప్పాలని చూస్తే రైతులు ప్రభుత్వంపై తిరగబడతారని హెచ్చరించారు.

గేట్‌వాల్ గుంతలో పడి కార్మికుడు మృతి

చండూరు,అక్టోబర్ 30: స్థానిక మున్సిపాలిటీలో వాటర్‌మన్‌గా పని చేస్తున్న బొమ్మకంటి భిక్షమయ్య (55) మంగళవారం రాత్రి గేట్‌వాల్ గుంతలో పడి మృతి చెందాడు. విధి నిర్వహణలో భాగంగా గేట్‌వాల్ సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు గుంతలో పడిపోయాడు. ఎవరూ గుర్తించక పోవడంతో మృతి చెందాడు. అయితే మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు, మృతుడి కుటుంబ సభ్యులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, బండ శ్రీశైలం పాల్గొన్నారు.

గ్యాస్ లీకై మహిళకు గాయాలు

శాలిగౌరారం, అక్టోబర్ 30 : శాలిగౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని పావురాలగూడెం గ్రామానికి చెందిన తండ పూలమ్మ బుధవారం సాయంత్రం ఇంట్లో గ్యాస్ స్టౌవ్‌పై వంట చేస్తుండగా గ్యాస్‌లీకై మంటలు చెలరేగడంతో గాయపడింది. వెంటనే పూలమ్మను నకిరేకల్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు.

ఘనంగా ఎస్‌పీటీ మార్కెట్ వార్షికోత్సవం

నీలగిరి, అక్టోబర్ 30. నల్లగొండ పట్టణంలోని ఎస్‌పీటీ మార్కెట్ 35వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా, దీపావళి పండుగల సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీ కూపన్ విజేతల కోసం డ్రాతీసే కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన డ్రా తీసి విజేతలను ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, ఎస్‌పీటీ మార్కెట్ కమిటీ సభ్యులు చిలువేరు చంద్రయ్య, రాపోలు శ్రీనివాస్, పెండెం ఆంజనేయులు, మిర్యాల సత్యనారాయణ, గంజి వెంకటేశం, సంగెం విష్ణు, సంగిశెట్టి నర్సింహ, సూరపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రా తీస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

చేతిపంపుల మరమ్మతులపై సిబ్బందికి శిక్షణ

నిడమనూరు, అక్టోబర్ 30 : చేతి పంపుల మరమ్మతులపై ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం బుధవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి.వెంకటేశం మాట్లాడుతూ మల్టీ పర్పస్ వర్కర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొనకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఈ వరికుప్పల వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ బ్యాడ్మింటన్ బాలుర జట్టుకు బంగారు పతకం

మిర్యాలగూడ, అక్టోబర్ 30 : ఈ నెల 29న సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 68వ ఎస్‌జీఎఫ్ బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్-17 విభాగంలో నల్లగొండ జిల్లా జట్టు విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. బాలికల వ్యక్తిగత విభాగంలో నల్లగొండకు చెందిన గుర్రం చందన, బాలుర విభాగంలో నల్లగొండకు చెందిన అన్విత్ నిహాల్‌రెడ్డి, శశాంక్ వనమాల, అఖిలేశ్‌గౌడ్ నేషనల్స్‌కు ఎంపికైనట్లు బ్యాడ్మింటన్ జిల్లా కోచ్ రామకృష్ణ తెలిపారు. వచ్చే నెల 17 నుంచి మధ్యప్రదేశ్‌లోని నర్మదాపురంలో జరిగే నేషనల్స్ సెక్షన్స్‌లో వీరు ఆడనున్నట్లు పేర్కొన్నారు.

సమగ్ర కులగణనను పతిష్టాత్మకంగా చేపట్టాలి: జాజుల

మిర్యాలగూడ, అక్టోబర్ 30: సమగ్ర కులగణను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. నవంబర్ 6 నుంచి కులగణన సర్వే ప్రారంభమవుతున్న సందర్భంగా పట్టణంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్‌లో కుల సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కులగణన సర్వే అని దీనిని హేతుబద్ధంగా నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. సమగ్ర కులగణనపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో కస్తూరి ప్రభాకర్, బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, గుండు శ్రీరాములుగౌడ్, కంచి సత్యనారాయణ, జ్వాలా వెంకటేశ్వర్లు, తిరందాసు వేణుగోపాల్, ఎర్రబెల్లి దుర్గయ్య, రామనర్సయ్య పాల్గొన్నారు.